# స్వచ్ఛ సర్వేక్షణలో ఆరు మున్సిపాలిటీలు

# మెరుగైన ర్యాంకులు సాధించాలి

**పది కీలక పారామీటర్లలో ఉత్తమ పనితీరు కనబర్చాలి**

**సర్క్యులర్ ఎకానమీ ఉ పిఎం సూర్య ఘర్‌పై విస్తృత అవగాహన కల్పించాలి**



**నంద్యాల బ్యూరో, జనవరి 6,(రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల్లో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించి ప్రజలు స్వచ్ఛమైన గాలి పీల్చుతూ ఆహ్లాదకర జీవనం గడిపేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్వచ్ఛ సర్వేక్షణఉ2025లో భాగంగా నిర్దేశించిన 10 కీలక పారామీటర్లపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛ సర్వేక్షణలో జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలు మెరుగైన ర్యాంకులు సాధించేలా లక్ష్యంగా పెట్టుకొని ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా క్రింది పది పారామీటర్లలో ప్రతి మున్సిపాలిటీ ఉత్తమ పనితీరు కనబర్చాలని ఆదేశించారు.

కనిపించే పరిశుభ్రత రహదారులు, మార్కెట్లు, బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా కనిపించేలా రోజువారీ పారిశుధ్య చర్యలు చేపట్టాలి.

వ్యర్థాల విభజన, సేకరణ ఒ రవాణా ఉ ఇంటింటి నుంచి తడిఉపొడి చెత్తను వేరు చేసి సేకరించి శాస్త్రీయంగా రవాణా చేయాలి.

సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఉ చెత్త ప్రాసెసింగ్ యూనిట్ల సమర్థ నిర్వహణ ద్వారా డంపింగ్ యార్డుల సమస్యను తగ్గించాలి.

పారిశుధ్యానికి ప్రాప్యత ఉ ప్రతి కుటుంబానికి మరుగుదొడ్ల సదుపాయం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

వాడిన నీటి నిర్వహణ గ్రే వాటర్ నిర్వహణ ద్వారా మురుగు నీరు రోడ్లపై నిల్వ కాకుండా చూడాలి.

డీస్లడ్జింగ్ సేవల యాంత్రీకరణ సెప్టిక్ ట్యాంకుల శుభ్రతను యాంత్రీకృత పద్ధతుల్లో నిర్వహించాలి.

స్వచ్ఛత కోసం వకాలత్వం (ఉూఎజఉశీఎఉఎఉ) ఉ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి.

పర్యావరణ వ్యవస్థ బలోపేతం సంస్థాగత ప్రమాణాలు ఉ మున్సిపల్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి.

పారిశుధ్య కార్మికుల సంపూర్ణ సంక్షమం కార్మికుల భద్రత, ఆరోగ్యం, సంక్షమానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

పౌరుల అభిప్రాయం ఒ ఫిర్యాదుల పరిష్కారం – స్వచ్ఛ సర్వేక్షణ, అన్నా క్యాంటీన్, మున్సిపల్ సేవలపై ప్రజా అభిప్రాయాన్ని సేకరించి వేగంగా సమస్యలు పరిష్కరించాలి.

స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో ప్రజాభిప్రాయానికి కీలక ప్రాధాన్యం ఉన్నందున, ప్రజలకు మెరుగైన మున్సిపల్ సేవలు అందించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి కొరత తలెత్తకుండా ఇప్పటి నుంచే ముందస్తు ప్రణాళికతో త్రాగునీటి వసతులు కల్పించాలన్నారు. తాము చేస్తున్న పనులు అధిక సంఖ్యలో ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. అలాగే సర్క్యులర్ ఎకానమీ దిశగా పిఎం సూర్య ఘర్ పథకంపై ప్రత్యేక ఫోకస్ పెట్టి, సౌరశక్తి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నిర్దేశించిన ప్రమాణాల మేరకు స్వచ్ఛ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి, స్వచ్ఛ సర్వేక్షణ ర్యాంకింగ్లో జిల్లా ముందంజలో నిలిపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.అదేవిధంగా మెప్మా కార్యక్రమాల ద్వారా మహిళలకు జీవనోపాధి అవకాశాలు పెంచాలని, ఈ రంగంలో జిల్లా ప్రస్తుతం రెండో స్థానంలో ఉన్న నేపథ్యంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నంద్యాల, డోన్, నందికొట్కూరు, బేతంచెర్ల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్లు శేషన్న, ప్రసాద్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, హరిప్రసాద్, కిషోర్, రమేష్ బాబు లతో పాటు మెప్మా పిడి వెంకట దాసు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణ పరీక్ష శిబిరాలు ప్రారంభం

**నంద్యాల ఐఎంఏ మహిళా వైద్య విభాగం నిర్వహణ**

**ప్రారంభించిన మహిళా వైద్య విభాగం అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ**

**క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు అవసరం: డాక్టర్ రవి కృష్ణ**






**నంద్యాల బ్యూరో, జనవరి 6,(రిపబ్లిక్ న్యూస్):** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ మహిళా వైద్య విభాగం ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ ( గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్) ను ప్రాథమిక దశలో గుర్తించడం కోసం ప్రత్యేక స్క్రీనింగ్ పరీక్ష శిబిరాలు మంగళవారం నుండి వారం రోజులపాటు నంద్యాలలో అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ఆసుపత్రులలో నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా మంగళవారం సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న జాబిల్లి ఆసుపత్రి లో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నంద్యాల మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి, కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ లాంచనంగా రిబ్బన్ కత్తిరించి శిబిరాలు ప్రారంభించారు.డాక్టర్ మాధవి, డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, ఐఎంఏ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ లక్ష్మ సౌజన్య, రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యురాలు డాక్టర్ వసుధ మాట్లాడుతూ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడానికి అవసరమైన పాప్ స్మియర్ పరీక్షలు,

హెచ్.పి.వి. డిఎన్ఏ పరీక్షలు 30 సంవత్సరాలు దాటిన మహిళలందరికీ నిర్వహించడం కోసం ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని, కొన్ని పరీక్షలు అందరికీ ఉచితంగా, కొన్ని పరీక్షలు స్తోమత ఉన్న వారికి రాయితీతో, పేదలకు ఉచితంగా వారం రోజులపాటు నంద్యాలలో ఉన్న అన్ని స్త్రీ వ్యాధి నిపుణుల ఆసుపత్రులలో చేస్తున్నామని తెలిపారు.

ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించడానికి స్క్రీనింగ్ పరీక్షలు చాలా కీలకమని అన్నారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే పూర్తిస్థాయిలో నయం చేయడానికి ఆస్కారం ఉంటుందని, ఎన్టీఆర్ వైద్య సేవలో క్యాన్సర్ ఆసుపత్రుల్లో ఈ చికిత్సలు ఉచితంగా చేస్తారని అన్నారు. మంత్రి ఫరూక్ గతంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో మంజూరు చేసిన స్టేట్ క్యాన్సర్ ఆసుపత్రి ఇప్పుడు ప్రజలకు అందుబాటులో ఉందని తెలిపారు.నంద్యాల మహిళా వైద్యులు ఏర్పాటు చేసిన ఈ పరీక్ష శిబిరాలలో పరీక్షలు చేయించుకోవల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన రెడ్డి,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, డాక్టర్ వసుధ, డాక్టర్ హరిత,ఐఎంఏ నంద్యాల పూర్వ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ వినోద్, డాక్టర్ జఫ్రుల్లా, వైద్యులు డాక్టర్ పెసల అశోక్, డాక్టర్ పాండురంగారావు, డాక్టర్ నీలా ప్రసాద్ ,మహిళా వైద్య విభాగం పూర్వ అధ్యక్షులు డాక్టర్ నర్మద, డాక్టర్ కల్పన, డాక్టర్ అరుణకుమారి, అకడమిక్ విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మల్లీశ్వరి,కార్యదర్శి డాక్టర్ లలిత పాల్గొన్నారు.

# పేద ఖైదీలకు సహాయం పథకం అమలు చేయాలి

**కలెక్టర్ శ్యాంప్రసాద్**



**శ్రీ సత్యసాయి ప్రతినిధి, జనవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** పేద ఖైదీలు ఆర్థిక ఇబ్బందుల కారణంగా జైల్లోనే ఉండిపోకుండా న్యాయం అందించాలనే లక్ష్యంతో 'పేద ఖైదీలకు సహాయం' పథకం అమలును మరింత ప్రభావంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో, జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో... జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశం నిర్వహించారు.

**నిధుల విడుదలకు జిల్లా స్థాయి సాధికార కమిటీ ఆదేశాలు**

ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ కలెక్టర్ మాట్లాడుతూ... డిఎల్ఎస్ఏ సిఫారసుల మేరకు నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజులలోపు జామీనుకు సంబంధించిన నిధుల విడుదలకు జిల్లా స్థాయి సాధికార కమిటీ ఆదేశాలు జారీ చేయాలని వివరించారు. మార్గదర్శకాలు అనుసరించి అన్ని అర్హత కలిగిన కేసులను డిఎల్ఎస్ఏ కార్యదర్శి జిల్లా స్థాయి సాధికార కమిటీ ముందు ఉంచడం జరుగుతుందన్నారు. ప్రతి నెల మొదటి, మూడవ సోమవారం ఆ రోజులు సెలవు అయితే తదుపరి పని దినంలో సాధికార కమిటీ సమావేశమై, డిఎల్ఎస్ఏ సిఫారసు చేసిన కేసులను పరిశీలించాలని తెలిపారు. పరిశీలన అనంతరం, విచారణలో ఉన్న పేద ఖైదీకి 'పేద ఖైదీలకు సహాయం' పథకం కింద ఆర్థిక సహాయం అవసరమని కమిటీ సిఫారసు చేస్తే, ఒక్కో ఖైదీకి గరిష్ఠంగా రూ.50వేల వరకు అవసరమైన మొత్తాన్ని కమిటీ నిర్ణయం తీసుకున్న తేదీ నుంచి ఐదు రోజులలోపు ఫిక్స్డ్ డిపాజిట్ లేదా ఇతర తగిన విధానంలో న్యాయస్థానానికి అందుబాటులో ఉంచేలా ఆదేశించవచ్చని తెలిపారు. ఈ నిర్ణయాన్ని అదే సమయంలో ఈమెయిల్ ద్వారా డిఎల్ఎస్ఏ, జైలు అధికారులకు తెలియజేయాలన్నారు. ఏదైనా కారణంగా ఐదు రోజుల లోపు కోర్టులో నిధులు జమ కాకపోతే, ఖైదీ విడుదల జరగకపోతే, ఆరవ రోజున జైలు అధికారులు ఈ విషయాన్ని డిఎల్ఎస్ఏ కు తెలియజేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, జరిమానా మొత్తాన్ని చెల్లించలేక దోషిగా తేలిన వ్యక్తి జైలు నుంచి విడుదల కాకపోతే, సంబంధిత జైలు సూపరింటెండెంట్ ఏడు రోజుల లోపు డిఎల్ఎస్ఏ కార్యదర్శికి సమాచారం ఇవ్వాలన్నారు.

**కేసులను గుర్తించేందుకు సూపరింటెండెంట్లకు ఆదేశాలు జారీ**

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ఖైదీ ఆర్థిక స్థితిగతులను జైలు సందర్శక న్యాయవాది, పారా లీగల్ వాలంటీర్, జిల్లా ప్రొబేషన్ అధికారి తదితరుల సహకారంతో ఏడు రోజుల లోపు పరిశీలించాలని సూచించారు. మార్గదర్శకాలు నిబంధనల మేరకు ఖైదీ విడుదల కోసం కోర్టులో జమ చేయాల్సిన జరిమానా మొత్తంగా రూ.25వేల వరకు సాధికార కమిటీ మంజూరు చేయవచ్చని, ఆ మొత్తానికి మించిన ప్రతిపాదనలకు పర్యవేక్షణ కమిటీ ఆమోదం అవసరమని తెలిపారు. ఇటువంటి అర్హత గల కేసులను గుర్తించేందుకు జిల్లాలోని అన్ని జైళ్ల డిప్యూటీ సూపరింటెండెంట్లకు తగిన ఆదేశాలు జారీ చేయాలని, పేద ఖైదీలకు సహాయం' పథకం అమలును జిల్లాలో మరింత ప్రభావవంతంగా అమలు చేసేందుకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో సబ్ జైల్ అధికారులు ఉమామహేశ్వర నాయుడు, శివరామకృష్ణ, హనుమప్ప ఏ.హుస్సేన్, డిఆర్డిఏ పిడి నరసయ్య, డిఎల్ఎస్ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ అంశాలపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్

**రీ సర్వే సమస్యల పరిష్కారంతో ప్రజలకు మెరుగైన సేవలు**

**- జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, జనవరి 6,(రిపబ్లిక్ న్యూస్):** రీ సర్వే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించి ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శక సేవలు అందిస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం విజయవాడలోని సీసీఎల్ఏ కార్యాలయం నుంచి రెవెన్యూ క్లినిక్స్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టం – పీజీఆర్ఎస్), రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, వెబ్ల్యాండ్ పోర్టింగ్, వాటర్ ట్యాక్స్ తదితర కీలక రెవెన్యూ అంశాలపై జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీసీఎల్ఏ & స్పెషల్ సీఎస్ జయలక్ష్మితో కలిసి ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) సాయిప్రసాద్ అధ్యక్షత వహించారు.నంద్యాల జిల్లా నుంచి కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ తదితర అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రీ సర్వేకు సంబంధించిన సమస్యలను దశలవారీగా పరిష్కరించి, ప్రజలకు మరింత సానుకూల దృక్పథంతో వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రెవెన్యూ సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఎ

# అఖిల భారత పులుల గణన-2026 : పాదయాత్రపై తాత్కాలిక ఆంక్షలు

**ఆత్మకూర్ ప్రాజెక్ట్ టైగర్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపోవ**

**నంద్యాల బ్యూరో, జనవరి 6,(రిపబ్లిక్ న్యూస్):** భారతదేశంలోని అన్ని టైగర్ రిజర్వ్ ప్రాంతాలలో ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అఖిల భారత పులుల గణన కార్యక్రమాన్ని 2026 సంవత్సరానికి గాను నాగార్జునసాగర్ – శైలం టైగర్ రిజర్వ్ పరిధిలో చేపట్టినట్లు ఆత్మకూరు ప్రాజెక్ట్ టైగర్ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విగ్నేష్ అపోవ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాతీయ స్థాయి కార్యక్రమంలో భాగంగా, నాగార్జునసాగర్ఉశ్రీశైలం టైగర్ రిజర్వ్ లోని ఆత్మకూరు డివిజన్ పరిధిలో ఫేజ్ దశలో_మెరా ట్రాప్‌ల ద్వారా పులుల గణన పనులు ప్రారంభించినట్లు తెలిపారు. బ్లాక్ఉ1 పరిధిలోని ఆత్మకూరు, నాగలూటి మరియు శ్రీశైలం రేంజ్‌లలో ఈ గణన పనులు ఫిబ్రవరి 13వ తేదీ వరకు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.అఖిల భారత పులుల గణన కార్యక్రమం జాతీయ ప్రాముఖ్యత కలిగినదైనందున, అలాగే శాస్త్రీయ గణన ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేందుకు, వెంకటాపురం నుండి హటకేశ్వరం వరకు పెచ్చరువు – నాగలూటి మార్గం గుండా పాదయాత్రను ఫిబ్రవరి 8వ తేదీ వరకు నిర్వహించవద్దని భక్తులకు సూచించినట్లు తెలిపారు. ఈ కాలంలో భక్తులు దోర్నాల రోడ్డు మార్గం ద్వారా ప్రయాణించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అయితే మహాశివరాత్రి పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని, ఫిబ్రవరి 8 నుండి 15 వరకు వెంకటాపురం నుండి హటకేశ్వరం వరకు పెచ్చెరువు – నాగలూటి మార్గం గుండా పాదయాత్రకు అనుమతి ఇవ్వబడుతుందని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. కావున, పాదయాత్ర చేయదలచిన భక్తులందరూ పై సమాచారాన్ని గమనించి, అఖిల భారత పులుల గణన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అటవీ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఏపీ మోడల్ స్కూల్, అవుకు లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

అవుకు **జనవరి 6,(రిపబ్లిక్ న్యూస్):** అవుకు పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఫిజిక్స్ సబ్జెక్టు బోధించేందుకు ఆసక్తి కలిగిన గెస్ట్ ఫ్యాకల్టీ అభ్యర్థులు బుధవారం నాడు పాఠశాలకు హాజరుకావాలని పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి హేమీమా ఒక ప్రకటనలో తెలిపారు.నెలకు రూ.12,000/- వేతనంతో గెస్ట్ ప్రాతిపదికన ఐదు నెలల కాలానికి ఈ నియామకం జరుగుతుందని తెలిపారు. బీఈడీ మరియు ఎం.ఎస్‌సి (ఫిజిక్స్) అర్హతలు కలిగిన అభ్యర్థులు తమ వారిజనల్ సర్టిఫికెట్లతో పాటు పాఠశాలకు రావాలని సూచించారు.అభ్యర్థుల ఎంపిక డెమో క్లాస్ నిర్వహణ ద్వారా జరుగుతుందని ప్రిన్సిపల్ హేమీమా తెలిపారు.

# జిల్లా వైసీపీ మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు

## చంద్రగిరి రాధా జన్మదిన వేడుకలు.






**గుత్తి జనవరి 06 ( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఎస్ ఎస్ పల్లికి చెందిన జిల్లా మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు చంద్రగిరి గొల్ల రాధా యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి,వైసీపీ సీనియర్ నాయకురాలు శాంతి ప్రియ,వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ సత్య ప్రియాంక, పట్టణ ఉపాధ్యక్షుడు రంగస్వామి,జిల్లా నాయకులు బేడల వెంకట్రాముడు మరియు వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ చంద్రగిరి రాధా యాదవ్ ఇలాంటి బర్త్డేలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామని తెలిపారు. అనంతరం జిల్లా మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు చంద్రగిరి రాధా యాదవ్ మాట్లాడుతూ.. నాకు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా అలాగే సోషల్ మీడియా ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలని మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్ బి,ఎం పి పి విశాలాక్ష,ఎర్రగుడి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నగేశం యాదవ్, కృష్ణ నాయక్,వైసీపీ సీనియర్ నాయకురాలు శాంతి ప్రియ,వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ సత్య ప్రియాంక, పట్టణ ఉపాధ్యక్షుడు రంగస్వామి,జిల్లా నాయకులు బేడల వెంకట్రాముడు,జీపు రమణ,ఆర్ యస్ రంగనాయకులు,పోలీస్ అబ్దుల్,కౌన్సిలర్ రమణ,కటిక అన్వర్,నూర్ నాయక్, వైసీపీ నాయకులు వారి బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహానందిలో గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థికి తీవ్ర గాయాలు

**- కడ్డీలు గుచ్చుకుని తలకు గాయం**

**- మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**






**మహానంది, జనవరి 6,( రిపబ్లిక్ న్యూస్)** మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థి విజయ్ తీవ్రంగా గాయపడిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. గోస్పాడు మండలం సాంబవరం గ్రామానికి చెందిన విజయ్ స్థానిక గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. అయితే పాఠశాల ఆవరణలో నిర్మిస్తున్న టాయిలెట్ల ప్రాంగణంలో ప్రమాదవశాత్తు కిందపడటంతో తలకు కడ్డీలు గుచ్చుకుని గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన విజయ్‌ను చికిత్స నిమిత్తం పాఠశాల హెచ్ఎం సత్యాలు నంద్యాల ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించినట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ శివప్రసాద్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని గాయపడిన విద్యార్థిని పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# కత్తెర పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి





**మహానంది,జనవరి 6, (రిపబ్లిక్ న్యూస్ం**
)రైతులు మొక్కజొన్నలో కత్తెరపురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరెడ్డి కోరారు. మంగళవారం మహానంది మండలంలోని బొల్లవరం,తమ్మడపల్లె గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించినప్పుడు ఆకుల పైన రంధ్రాలు కనిపిస్తాయన్నారు.మొవ్వు లోపల పురుగు సంబంధించిన విసర్జన మల పదార్థము కూడా కనిపిస్తూ ఉంటుందన్నారు.నివారణకు మొక్కజొన్న విత్తనానికి ఇమిడా క్లోప్రిడ్ అనే మందుతో ఐదు మిల్లీలీటర్లు కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేసుకోవాల తెలిపారు. కత్తెర పురుగు నివారణకు తొలి దశలో విత్తిన ఏడు నుండి పది రోజుల లోపల పురుగు గుడ్ల నివారణకు వేప నూనెను ఎకరాకు ఒక లీటర్ చొప్పున పిచికారి చేయాలన్నారు. ఎకరాకు ఐదు చొప్పున లింగాకర్షక బుట్టలు వాడుట ద్వారా పురుగు ఉధృతిని తెలుసుకోవచ్చు అని,పురుగును గమనించిన వెంటనే అశ్రద్ధ చేయకుండా ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు.వారం రోజులకు తయోడికార్బ్ అనే మందును 1 గ్రాము ఒక లీటర్ నీటికి లేదా స్పైనిటోరం అనే మందును 0.5 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా క్లోరంటినిలిప్రోల్ అనే మందును 0.4 మి. లీ ఒక లీటర్ నీటికి లేదా స్పైనో సాడ్ అనే మందును 0.3 మి. లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 10 కిలోల తవుడు, రెండు కిలోల బెల్లం , రెండు నుండి మూడు లీటర్ల నీరు కలిపి 24 గంటలు పులియబెట్టి సుడులలో వేసుకునే ముందు 100 గ్రాముల తయోడీకార్బ్ మందుని కలుపుకొని, విషపు ఏరగా తయారు చేసుకుని మొక్క సుడిల్లో వేయడం ద్వారా పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నిప్పు అడవికి ముప్పు

## డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ రావు



మల్లాపూర్ మండలం రేగుంట గ్రామంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ రావు ఆధ్వర్యంలో అడవిలో నిప్పు వలన కలిగే నష్టాల వలన గ్రామస్థులకు అవగాహనా కల్పించడం జరిగింది.
అడవిలో అగ్ని ప్రమాదల ముప్పుపై మంగళవారం మెట్పల్లి రేంజ్ పరిధిలోని రేగుంట గ్రామంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేష్ రావు ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అడవిలో నిప్పు అంటుకుంటే చెట్లు కాలిపోయి ఇబ్బందులు తలెత్తి వన్య ప్రాణులకు ముప్పు పొంచి ఉందని తెలిపారు. చెట్లను నరికేయడం వలన కోతులు ఊర్లలోకి వచ్చి పంటలను నాశనం చేస్తున్నాయని అన్నారు. ప్రతి ఒకరు అటవీ సంరక్షణకు సహకరించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రఫి, కోరుట్ల బీట్ ఆఫీసర్ సాయిరాం, విఎస్ఎస్ చెర్మన్ కలుసాని రాజన్న, మాజీ ఉప సర్పంచ్ మంద మల్లారెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి సురుకంటి శ్రీనివాస్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు సురుకంటి తిరుపతి రెడ్డి, బాస రాజారెడ్డి, బషీరుద్దిన్, బండారి రాంచంద్రం, తిప్పనవేణి రాజమల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేఎంసి మొట్టమొదటి ప్రిన్సిపల్ డా. వెంకటరామయ్యకు ఘన నివాళి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 6)**
కర్నూల్ మెడికల్ కాలేజీ మొట్టమొదటి ప్రిన్సిపల్, ఫిజియాలజీ విభాగ తొలి విభాగాధిపతి కీర్తిశేషులు డాక్టర్ వెంకటరామయ్య వర్ధంతి సందర్భంగా మంగళవారం మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా నివాళులర్పణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన డా. వెంకటరామయ్య విగ్రహానికి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ మరియు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్_. చిట్టి నర్సమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. ఫిజియాలజీ విభాగానికి ఆయన అందించిన సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫిజియాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎలిజబెత్ రాణి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాధిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తులసి, పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థులు, నాన్–టీచింగ్ సిబ్బంది పాల్గొని డా. వెంకటరామయ్యకు ఘన నివాళులు అర్పించారు.డా. వెంకటరామయ్య వైద్య విద్యాభివృద్ధికి చేసిన కృషి చిరస్మరణీయమని పలువురు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతానికి రాజకీయ పార్టీల సహకారం అవసరం

## ఓటర్ల జాబితా శుద్ధికి ప్రత్యేక సమగ్ర సవరణ కీలకం

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 6)**
ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఉ ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా, సమర్థవంతంగా అమలు చేయాలంటే రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ అన్నారు.మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన ముఖ్య అంశాలపై ఆయన విస్తృతంగా అవగాహన కల్పించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎస్ఐఆర్ అనేది ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి సవరించే ప్రత్యేక ప్రక్రియగా ఆయన వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం,



మరణించినవారు, డూప్లికేట్ పేర్లను తొలగించడం, చిరునామా మారిన ఓటర్ల వివరాలను సరిచేయడం, అలాగే కొత్తగా అర్హత పొందిన యువ ఓటర్లను జాబితాలో చేర్చడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని



తెలిపారు. ఈ విధంగా రూపొందే ఓటర్ల జాబితా పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండటం వల్ల ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.
ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో ఏర్పడే అపోహలు, సందేహాలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారంతో నివృత్తి చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం విడుదల చేసే అధికారిక సమాచారాన్ని మాత్రమే ప్రజల్లోకి తీస్తుళ్లాలని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కల్పించడం అందరి బాధ్యతగా పేర్కొన్నారు.
బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు) ఓటిపిలు అడగరని, గుర్తింపు కార్డుతోనే ఇంటింటికీ వచ్చి ధృవీకరణ చేపడతారని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్‌కు సంబంధించిన ప్రచారాన్ని మరింత ఉధృతం చేస్తామని, బీఎల్‌వోలు ప్రజల వద్దకు వచ్చినప్పుడు పూర్తి సహకారం అందేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు చొరవ చూపాలని ఆర్వో కోరారు.
ఈ సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్‌జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ కే.వి. సతీష్ కుమార్ రెడ్డి, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, ఎస్‌ఈ రమణమూర్తి, ఎలక్షన్స్ సూపరింటెండెంట్ సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాల్సిన చేతులే అవినీతికి పాల్పడ్డాయి

## కర్నూలులో ఎస్.ఐ. అరెస్ట్ -హత్యాయత్నం కేసు ఉందంటూ భయపెట్టి లంచం వసూలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 6)**
కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్.ఐ. కిరణ్ కుమార్ లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు వలపన్ని పట్టుకున్నారు. నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం యనకండ్ల గ్రామానికి చెందిన శివనాగిరెడ్డి పై అతని భార్య మహిళా పోలీస్ స్టేషన్‌లో వేధింపుల కేసు నమోదు చేసింది.ఈ కేసును ఆధారంగా చేసుకొని, శివనాగిరెడ్డి పై హత్యాయత్నం కేసు కూడా నమోదు అయ్యిందని, త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్.ఐ. కిరణ్ కుమార్ అబద్ధంగా భయపెట్టినట్లు ఏసీబీ డీఎస్పీ సోమన్న తెలిపారు. వాస్తవానికి అలాంటి సెక్షన్ నమోదు కాకపోయినా, లేనిపోని నేరాన్ని ఉన్నట్లు చెప్పి బాధితుడిని భయాందోళనకు గురి చేశారని పేర్కొన్నారు.
ఈ కేసులో అరెస్టు చేయకుండా ఉండాలంటే



రూ.60,000 లంచం ఇవ్వాలని ఎస్.ఐ. కిరణ్ కుమార్ డిమాండ్ చేసినట్లు శివనాగిరెడ్డి తెలిపారు. తన వద్ద అంత డబ్బులు లేవని 30000 వేల రూపాయలు ఇవ్వగలనని చెప్పగా దానికి ఒప్పందం కుదుర్చుకున్నాడు లంచం ఇవ్వడానికి ఇష్టపడని బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో,




వారు వెంటనే స్పందించి వలపట్టు ప్రణాళిక రూపొందించారు.
ఏసీబీ అధికారుల సూచనల మేరకు శివనాగిరెడ్డి నిర్ణీత సమయంలో ఎస్.ఐ. కిరణ్ కుమార్ ఇంటి వద్ద లంచం డబ్బులు అందజేస్తుండగా, అక్కడే ఉన్న ఏసీబీ బృందం వలపన్ని ఎస్.ఐ.ను పట్టుకుంది. లంచం డబ్బులను స్వీకరిస్తున్న సమయంలోనే పట్టుకోవడంతో ఆరోపణలు నిర్ధారణ అయ్యాయని అధికారులు తెలిపారు.
లేని సెక్షన్ ఉన్నట్లు చెప్పి భయపెట్టి లంచం తీసుకున్నందుకు గాను ఎస్.ఐ. కిరణ్ కుమార్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేస్తున్నట్లు ఏసీబీ డీఎస్పీ సోమన్న వెల్లడించారు. ఈ ఘటన పోలీసు విభాగంలో కలకలం రేపగా, అవినీతిపై ఏసీబీ కఠిన చర్యలకు ఇది నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.

# మోసపూరిత కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలి

## ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పేరుతో యూపీఐ మోసాలు

## -నగర ప్రజలకు కమిషనర్ పి. విశ్వనాథ్ హెచ్చరిక



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 6)**
నగర ప్రజలు మోసపూరిత ఫోన్ కాల్స్ పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ సూచించారు. ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ బకాయిలు ఉన్నాయని చెబుతూ ఫోన్ పే లేదా ఇతర యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా డబ్బులు చెల్లించాలంటూ అజ్ఞాత వ్యక్తులు మోసపూరిత కాల్స్ చేస్తున్న ఘటనలు తమ దృష్టికి వచ్చాయని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.కర్నూలు నగర పరిధిలో కొందరు వ్యక్తులు తాము మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతున్నామని చెప్పి, ట్రేడ్ లైసెన్స్ మరియు ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ తరఫున ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యక్తిగత ఫోన్ కాల్స్ ద్వారా పన్నులు లేదా ఇతర చెల్లింపులు అడగబోమని స్పష్టం చేశారు.పన్నుల వసూలు కోసం నగరపాలక సంస్థకు సంబంధించిన ప్రత్యేక యూపీఐ ప్లాట్‌ఫాం లేదని తెలిపారు. ఇలాంటి ఫోన్ కాల్స్ వస్తే ప్రజలు నమ్మకుండా వెంటనే కాల్ కట్ చేయాలని, ఫోన్ పే లేదా ఇతర ఆన్‌లైన్ చెల్లింపులు చేయరాదని సూచించారు.ఇలాంటి మోసాలకు గురైన వారు లేదా అనుమానాస్పద కాల్స్ వచ్చినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, అలాగే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని కమిషనర్ పి. విశ్వనాథ్ కోరారు.

# అందోల్ జోగిపేట్ మున్సిపల్ చైర్మన్ పీఠం చిట్టిబాబు అర్హుడు.

**-ఆత్మ కమిటీ డైరెక్టర్ తుడుం యాదయ్య.**
**-చిట్టిబాబు ఆ పీఠాన్ని దక్కించుకోవాలనిఆశగా ఎదురుచూస్తున్న కార్యకర్తలు.**
**-ఆపదలో అబద్ధాంధవుడు.-నమ్ముకున్న వాళ్లకు వెన్నంటి తోడుంటాడు.**
**-రాత్రి పగలనకుండా ప్రజల కష్టాలు చూసేవాడు.**
**-చిట్టిబాబును మున్సిపల్ చైర్మన్ గా చూడాలని అక్కాచెల్లెళ్లు అన్నదమ్ముల కోరిక.**



**అందోల్ జనవరి 6 ( రిపబ్లిక్ న్యూస్ )**
అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికల వేడి జోరు జోర్ అందుకుంటుంది. మున్సిపల్ చైర్మన్ పీఠం చిట్టి బాబుకి దక్కలని కార్యకర్తలు, ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అన్నా అంటే చాలు నేనున్నానంటాడు. అక్క చెల్లెమ్మలకు తమ్ముడిగా అండగా ఉంటానంటాడు. ఎలాంటి కష్టం వచ్చిన ప్రజల ముందు ఉండి కష్టసుఖాలలో ఆదుకునే నాయకుడు చిట్టిబాబు అని గ్రామ ప్రజల ధీమా వ్యక్తం చేస్తున్నారు. అందరూ జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఉంటే ఇంకా ఎంతో అభివృద్ధి అవుతుందని రాబోయే ఎలక్షన్లలో చిట్టిబాబు చైర్మన్ కావాలన్నదే ప్రజల ఆశయం.

# డిఎంహెచ్వో చే ఆరోగ్య కేంద్రం తనిఖీ



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 06 రిపబ్లిక్ న్యూస్**
చిత్తూరు డిఎంహెచ్వో సుధారాణి మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని లద్దిగం ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని అయితే స్థలం ఇంకా అందుబాటులో లేక పోయిందన్నారు ఈ మేరకు స్థలం కోసం జిల్లా కలెక్టర్కు నివేదిక ఇస్తున్నట్లు వివరించారు.స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఉండాల్సిన వైద్యాధికారి సక్రమంగా విధులు కు హాజరు కాలేదని వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సంజీవినిపై అందరికీ అవగాహన కలిగి ఉండాలని ఇంట్లోంచి ఉచితంగా వైద్యం పొందడానికి ప్రభుత్వం ఈ సంజీవని పథకం రూపొందించింది అన్నారు. ఈ మేరకు జిల్లాలో అందరూ సంజీవినిపై శిక్షణ తీసుకున్నారని జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అనంతరం పలు రికార్డులను తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మోనా ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ఎవరికైనా శిక్ష తప్పదు: డిఎస్పి



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 06 రిపబ్లిక్ న్యూస్**
స్థానిక హైస్కూల్ వీధిలోని చర్చి పక్కన గల గంగాధరం పెయింట్ వ్యాపారిపై పెద్ద కొండా మరి కి చెందిన శ్రీదేవి ఆమె అల్లుడు రాజేష్ రెడ్డి చిన్న కొండా మరి ఆటో డ్రైవర్ చంగల్రాయప్పలు దాడి చేసి పెయింట్ డబ్బాలు తీసుకొని వెళ్లడమే కాకుండా దుకాణాన్ని మూసివేసి తాళాలు వేశారు. ఈ సంఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై నాగేశ్వరరావు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన విషయం విధితమే ఇందులో భాగంగా మంగళవారం మదనపల్లి డిఎస్పి మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకున్నారు బాధితుని కలసి వివరాలను అడిగి తెలుసుకున్నారు దుకాణం లోపల బయట పరిశీలించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ఎవరికైనా శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్, ఎస్ఐ నాగేశ్వరరావు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ పారిశుద్ధ్యం పై దృష్టి సాధించాలి




**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 06 రిపబ్లిక్ న్యూస్** గ్రామీణ పారిశుద్ధంపై దృష్టి సాదించాలని ఎంపీడీవో లీలా మాధవి అన్నారు స్వర్ణాంధ్ర సత్యాంధ్ర లో భాగంగా మండలంలోని ఆరు పంచాయతీలకు తోపుడుబండ్లను అందించారు గ్రీన్ అంబాసిడర్లు తోపుడు బండ్లను ఉపయోగించి తడి చెత్త పొడి చెత్త సేకరించాలని అన్నారు స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా గ్రామీణ ప్రాంతాలు పయనించేలా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయ రంగం బలోపేతం

**యం.పి. అంబికా, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**





**శింగనమల వ్యవసాయం, జనవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల కిసాన్ మేళా – 2026 కార్యక్రమం బుక్కరాయసముద్రం మండలం, రేకులకుంటలోని ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా కేంద్రం నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యం.పి. అంబికా లక్ష్మ నారాయణ , జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ , కార్మిక సంక్షమ శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివ యాదవ్ గారితో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. మొదటగా వ్యవసాయ రంగంలోని వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు, పనిముట్లు, తదితర స్టాల్స్ వద్దకు వెళ్లి పరిశీలించారు. అనంతరం మేళా సభ ప్రారంభం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు.

**సంబంధం లేని వ్యక్తుల పేర్ల మీద భూ రికార్డులు నమోదు**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షమం, రైతుల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అందిస్తున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోకుండా, రైతుల భూములను సంబంధం లేని వ్యక్తుల పేర్ల మీద భూ రికార్డుల యందు నమోదు చేసి, భూకబ్జాలు చేసి, రైతుల పాలిట యమకింకర్ల పాలన అందించారన్నారు. కూటమి ప్రభుత్వం అన్యాక్రాంతమైన భూములను, భూ పట్టా పాస్ పుస్తకాలు పై రాజకీయ గుర్తులు లేకుండా రాజముద్ర తో పాస్ పుస్తకాలు అందించే కార్యక్రమంనకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టారు. రైతులకు 100 శాతం నుండి 90 శాతంతో డ్రిప్ పనిముట్లు, అలాగే ఆధునిక వ్యవసాయ పనిముట్లు, ముఖ్యంగా రైతులకు ఆధునిక డ్రోన్_మెరాలు అందించి, వ్యవసాయానికి ప్రభుత్వం తరపున ప్రాధాన్యం ఇస్తూ, రైతే రాజు అనే నానుడిని నిజం చేస్తున్నారని పేర్కొన్నారు.

**సుఖీభవ అన్నదాత కింద రూ.20వేలు ఆర్థికంగా భరోసా**

ఒకే రకం పంటలు వరుసగా సాగు చేయకుండా, పప్పు పంటలను మార్పిడిలో చేర్చాలన్నారు. ప్రకృతి సహజంగా లభించే పోషకాలు, ఎరువులను వాడాలన్నారు. భూసార పరీక్షల ఆధారంగా పంటలు పుష్కలంగా పండించాలి. వ్యవసాయ రంగంలో విశేష కృషి చేసి, రైతులకు అండగా ఉంటున్న వ్యవసాయ శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలిపారు. సుఖీభవ అన్నదాత కింద సంవత్సరానికి రూ.20వేలు ప్రభుత్వం ఆర్థికంగా భరోసా ఇస్తున్నాదని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగానికి ఆరు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్న ఈ ఆచార్య ఎన్. జీ.రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం నియోజకవర్గంలో ఉండడం మన అదృష్టమన్నారు. రైతు సంక్షమం, వ్యవసాయ అభివృద్ధి అనే లక్ష్యంతో నిరంతరం ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యంగా గత 20 సంవత్సరాలు కాలంలో వ్యవసాయ రంగంలోనే ఒక ఆధునిక వినూత్న అధునాతనమైన సాగు పద్ధతులు రైతుల వద్దకు తీసుకువచ్చింది. కేవలం పంటలు పండించడమే కాకుండా రైతులాభ సాటిగా ఉండాలి ఆదాయం పెరగాలి అనే దృఢ సంకల్పంతో ఈ విశ్వవిద్యాలయం పనిచేస్తుందన్నారు. వ్యవసాయ ఆధునీకరణ సాంకేతిక పరిజ్ఞానాన్ని సాగులోకి తీసుకురావడం,కొత్త విత్తన రకాలు,నీటి పొదుపు పద్ధతులు,సమగ్ర సస్యరక్షణ విధానాలు,యంత్రీకరణ వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. భూమి నుంచి మార్కెట్ వరకు రైతుకు అవసరమైన ప్రతి అంశంలో పరిష్కారాలు చూపిస్తూ రైతు జీవితాన్ని సులభతరం చేసిందన్నారు. రైతు అభివృద్ధి,లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఈ విశ్వవిద్యాలయం వ్యవసాయ రంగాన్ని మరింత ముందుకు తీస్తుల్లి,రైతులకు బలమైన భరోసాగా నిలుస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# గుత్తిలో 8వ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 2026 పోస్టర్ల ను విడుదల చేసిన మున్సిపల్ కమీషనర్



**గుత్తి జనవరి 06( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి మునిసిపల్ కార్యాలయంలో మంగళవారం అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ,ఫిల్మ్ డైరెక్టర్ రషీద్ భాష ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 8వ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 2026 పోస్టర్ల ను గుత్తి మునిసిపల్ కమీషనర్ జబ్బర్ మియా చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా మాట్లాడుతూ అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ ని గుత్తి వాసులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ,ఫిల్మ్ డైరెక్టర్ రషీద్ భాష మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడు సంవత్సరాల నుంచి అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ కండక్ట్ చేయడం జరుగుతుందని దీనికి షార్ట్ ఫిలిం తీసిన వారందరూ వారి వారి యొక్క ప్రతిభను గుర్తించే విధంగా షార్ట్ ఫిలిమ్స్ అన్ని స్క్రీనింగ్ చేసి అందులో ఉత్తమ షార్ట్ ఫిలిమ్స్ పొందిన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు. దీనికి ఇప్పటినుంచి జనవరి 20 తేదీ లోపల లఘు చిత్రాలు నిర్మించిన వారు పంపాలని, అలాగే 27వ తేదీ నుంచి మూడు రోజులు స్క్రీనింగ్ చేయబడతాయని, 31వ తేదీ అవార్డు ఫంక్షన్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు. అలాగే ఎనిమిదవ అనంత ఫిలిం ఫెస్టివల్ లో భాగంగా జనవరి 28 నుంచి ఏ ఐ క్రియేటివిటీ ట్రైనింగ్ క్లాసెస్ జరుగునని, అందుకు పాల్గొనే వారు ఈనెల 20 లోపల తమ పేర్లను వాట్సప్ ద్వారా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఫిల్మ్ సొసైటీ అధ్యక్షులు ,ఫిల్మ్ డైరెక్టర్ రషీద్ భాష,గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, షార్ట్ ఫిల్మ్ ప్రొడ్యూసర్, హీరో,డైరెక్టర్ విజయభాస్కర్ చౌదరి,మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ 5వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బరిలో. బిఆర్ఎస్ సినియర్ నాయకుడు తుడుం రాజు.



**అందోల్ జనవరి 3 ( రిపబ్లిక్ న్యూస్)** అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో 5వ వార్డ్ నుండి బిఆర్ఎస్ పార్టీ బరిలో ఉంటానని ఆశీర్వదిస్తే అభివృద్ధికై ప్రజల కష్టాలు తీరుస్తానని ఆయన అన్నారు. ఇప్పటివరకు ఒకే పార్టీ ఒకే జెండా ప్రస్తుతం అందోల్ జోగిపేట్ మున్సిపల్ 5వ వార్డు కౌన్సిలర్ బరిలో ఉన్నానని ఆయన అన్నారు .మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆశీస్సులు తనకే ఉన్నాయంటూ 5వ వార్డ్ కౌన్సిలర్ బరిలో నేను ఉంటానని తుడుం రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

# గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డు లో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గుత్తి జనవరి 06 (రిపబ్లిక్ న్యూస్)లి** అనంతపురం జిల్లా గుత్తి పట్టణం లోని మార్కెట్ యార్డ్ నందు ఏపీ మార్క్ పెడ్ మరియు నా పెడ్ వారి ఆధ్వర్యంలో మంగళవారం కందులు కొనుగోలు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్, అగ్రికల్చర్ అధికారి ముస్తక్ అహమ్మద్ తో కలిసి కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులను ఆదుకునే ప్రభుత్వం ఉంది అంటే అది మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని తెలియజేశారు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధర ఒక్క క్వింటం 8000 రూపాయలు ప్రకారం కొనుగోలు చేయడం జరుగుతుంది కావున ఈ అవకాశాన్ని గుత్తి మరియు పామిడి మండల పట్టణాలలో ఉండే రైతులందరూ ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాల్సిందిగా తెలిపారు. అనంతరం కంది రైతులు మాట్లాడుతూ ఇదివరకు ఎప్పుడు రైతులకు సరైన గిట్టుబాటు ధర అందేది కాదు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు గిట్టుబాటు ధర కల్పించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం రైతులందరూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తి పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్,గుత్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కలచెరువు ప్రతాప్,వైస్ చైర్మన్ పామిడి మానిక్ బాషా,మండల అధ్యక్షులు లక్ష్మి రంగ యాదవ్,ఆస్పత్రి కమిటీ సభ్యుడు చికెన్ శీన,జిల్లా ఉపాధ్యక్షుడు బద్రి వలి, గిరిజన డైరెక్టర్ రమేష్ నాయక్,లాయర్ సోము,రైటర్ రామకృష్ణ,బీసీ కాలనీ రామకృష్ణ,మాజీ కౌన్సిలర్ సుంకన్న,పిల్లెలి సుధాకర్,మహిళా నాయకు రాలు సునీత,శ్రీదేవీ,యువనాయకులు పోతుల అరవింద్ యాదవ్,బండగేరి రవి,కాలవ భరత్ కుమార్,బాలకృష్ణ,వంశీ,మరియు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,రైతులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అనుబంధ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పరిటాల కుటుంబానికి ఎదురుదెబ్బ

**సుదీర్ఘ కాలంగా టీడీపీలో ఉన్న వారు వైఎస్సార్‌సీపీలోకి**

**అధికారం ఉన్నా అసంతప్తితో పార్టీని వీడిన తమ్ముళ్లు**

**పరిటాల సునీత మీద పెద్ద ఎత్తున వ్యతిరేకత**

**సవినయంగా పార్టీలోకి వారిని ఆహ్వానిస్తున్నాం**

**రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ అబశ్రీశ్రీరెడ్డి**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** కూటమి ప్రభుత్వం 18 నెలలు కూడా నిండకనే రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల కుటుంబానికి రాజకీయంగా ఎదురుదెబ్బ తగిలింది. చెన్నేకొత్తపల్లి మండలం ముష్టికోవెల పంచాయతీ టీడీపీ నాయకులు పరిటాల కుటుంబానికి షాక్ ఇచ్చారు. 20 కుటుంబాలు మంగళవారం రాప్తాడు మాజి ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ అబశ్రీశ్రీరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సిపిలో చేరారు. అనంతపురం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారందరికీ పార్టీ కండవాలు కప్పిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సాదారంగా ఆహ్వానించారు. టీడీపీ సీనియర్ నాయకులు నాగేపల్లి శంకరప్ప, నాగేపల్లి సత్యనారాయణ, బూడిద అక్కులప్ప, బూడిద నాగరాజు, తలారి రంగప్ప, తలారి ఆంజనేయులు, తలారి మురళి, కోడిపల్లి ఈశ్వరప్ప, కట్టుబడి ఆంజనేయులు, పాతపాళ్యం అక్కులప్ప, నీళ్ల చిరంజీవి, కమ్మర శ్రీరాములు, కమ్మర అంజి, దాసరి కదిరప్ప, పల్లెన్న, కురబ బోసే రామాంజి, తలారి సంజీవ, దళవాయిపల్లి చిరంజీవి, మేకల పోతన్న ఉన్నారు.

**పార్టీలోకి వచ్చిన వారికి అగ్రతాంబూలం**

ఈ సందర్భంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటున్నాకూడా కార్యకర్తలు ఆ పార్టీని వీడుతున్నారన్నారు. ఎన్నికల ముందు వారికి ఏదైతే భరోసా కల్పించారో దాన్ని నిలబెట్టుకోవడంలో ఆ పార్టీ, పరిటాల సునీత విఫలమైందన్నారు. అధికారం కేవలం కొందరికీ చుట్టంగా మారి, అక్రమ సంపాదనకు ఉపయోగించుకుంటున్నారు తప్ప సామాన్య ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు ఏమాత్రం ఉపయోగపడడం లేద ని మండిపడ్డారు. 30 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలో ఉంటున్నవారు మంగళవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని, పార్టీలోకి వచ్చిన వారికి తప్పనిసరిగా అగ్రతాంబూలం ఉంటుందని, వైఎస్సార్‌సిపిని మరింత బలోపేతం చేయాలన్నారు. నా నుంచి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వరకు వీరికి గుర్తింపు ఉంటుందని, ఇదే ఒరవడితో రానన్న రోజుల్లో పార్టీని మరింత పటిష్టం చేసుకుని జగనన్నను సీఎంను చేసేందుకు కంకణబద్ధులై ఉంటామన్నారు. ఒక్క రాప్తాడు నియోజకవర్గం, అనంతపురం జిల్లానే కాదు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఇదే పరిస్థితి నెలకొందన్నారు. హామీలు ఇచ్చినా పథకాలు రాక ప్రజల్లో తిరగలేకపోతున్నారన్నారు.



**లైనింగ్ పనులు ద్వారా భూగర్భ జలాలు అడుగంటాయి**

పాపంపేటలో 2 వేల కోట్ల విలువైన భూములను అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుని కొట్టేయాలని చూశారన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో ప్రభుత్వం దిగొచ్చి అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేసేలా నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేసిందన్నారు. హంద్రిఉనివా కాలువకు లైనింగ్ పనులు చేపట్టడం ద్వారా భూగర్భ జలాలు అడుగంటు తున్నాయన్నారు. శాంతిభద్రత సమస్యలు నెలకొన్నాయని, రామగిరి మండలంలో కురుబ మజ్జిగ లింగమయ్యను దారుణంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడులో నారాయణరెడ్డి, సావిత్రమ్మ దంపతులను హత్య చేశారని, అనేక సందర్భాల్లో ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తమవుతోందన్నారు. సీఎం చంద్రబాబు అమరావతి కోసం తీసుకొచ్చిన రూ. 3 లక్షల కోట్లు అక్కడే ఖర్చు చేసే ప్రయత్నం చేస్తున్నారని, తక్కిన 12 జిల్లాల్లోనూ అభివృద్ధి ముచ్చుకైనా కనిపించలేదని, దీనిపై అన్ని వర్గాల ప్రజల్లోనూ తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు.

# మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

**ఎమ్మెల్యే దగ్గుపాటి గారిని ప్రత్యేకంగా ఆహ్వానించిన చైర్మన్ బల్లా పల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లా**

**ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం వ్యవసాయం, జనవరి 06,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ నెల 8న జరగనున్న ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారిని ప్రత్యేకంగా ఆహ్వానించారు. టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యేను నూతన కమిటీ సభ్యులు కలిశారు. చైర్మన్ బల్లా పల్లవి, వైస్ చైర్మన్ అర్షదుల్లాతో పాటు, మార్కెట్ ఉన్నతాధికారి రాఘవేంద్ర, ఇతర కమిటీ సభ్యులు ఆయన్ని ప్రత్యేకంగా ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానించారు. ముందస్తుగా నూతన కమిటీకి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం మార్కెట్ యార్డును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. రైతులకు మార్కెట్ యార్డులో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు వారికి సూచించారు.

# పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభించబోతున్నాం

**భూములిచ్చిన రైతులకు త్వరలోనే పరిహారం -రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రకటన**

**గంగులకుంటలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ -వైసీపీ నిర్వాకం వలనే సబ్ డివిజన్ సమస్యలన్న సునీత**



**రాప్తాడు వ్యవసాయం, జనవరి 05, (రిపబ్లిక్ న్యూస్):** రాప్తాడు నియోజకవర్గ ప్రజలు, రైతుల చిరకాల స్వప్నమైన పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనులు ఈ నెలలోనే ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. రాప్తాడు మండలం గంగులకుంటలో ఆమె పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంతకుముందు గంగులకుంట గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రూ.13.05లక్షల సర్వశిక్ష అభియాన్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదిని ఎంఈఓ, మండల అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మాజీ అంగన్వాడీ టీచర్ సరోజమ్మ 50మంది పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులను ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అస్తవ్యస్తం చేశారన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు, హద్దు రాళ్లపై తన బొమ్మలు వేసుకునేందుకు చూపిన శ్రద్ధ.. భూ సమస్యల పరిష్కారంపై చూడలేదన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా (22–ఎ)లో నుండి ఐదు కేటగిరీల భూములను తొలగించి రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. వారసత్వ ఆస్తులను రూ.100కే రిజిస్ట్రేషన్ చేయించి రైతులకు మేలు చేస్తోందన్నారు. గతంలో రీ సర్వే చేసిన సమయంలో సబ్ డివిజన్లు సరిగా చేయకపోవడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జాయింట్ ఎల్.పి.ఎంల విషయంలో రైతులు పరస్పర అంగీకారానికి రావాలన్నారు. విషయాన్ని కోర్టు వరకు తీస్తుల్లి ఇబ్బందులు పడద్దన్నారు. మరోవైపు పేరూరు ప్రాజెక్టు విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు వారి కర పత్రిక(సాక్షి) చేస్తున్న విమర్శలపై ఎమ్మెల్యే సునీత తీవ్రంగా స్పందించారు. పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా ద్వారా నీరు అందించే పనులకు 2018లో ప్రభుత్వం ఆమోదం తెలిపిందన్నారు. అదే ఏడాది పనులు ప్రారంభించామని.. రైతుల నుంచి భూసేకరణ చేశామన్నారు. కొంత వరకు రైతులకు పరిహారం కూడా ఇచ్చామన్నారు. అయితే ఆతర్వాత 6నెలలకే వైసీపీ ప్రభుత్వం వచ్చిందన్నారు. గత ఐదేళ్లలో ఈ ప్రాజెక్టు విషయంలో కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదన్నారు. ఇక్కడున్న తోపు తామేదో చేస్తామని.. జగన్ రెడ్డితో మళ్లీ భూమి పూజ కూడా చేయించారన్నారు. ఉన్న రిజర్వాయర్లను క్యాన్సిల్ చేసి మరో రెండు రిజర్వాయర్లు తీసుకొచ్చారన్నారు. పోనీ అవైనా చేశారా అంటే కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. అందుకే ఇదే నెలలోనే పేరూరు ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తా మన్నారు. అదే విధంగా భూములిచ్చిన రైతులకు పరిహారం కూడా త్వరలో ఇస్తున్నట్టు ఎమ్మెల్యే పరిటాల సునీత చెప్పారు. రాప్తాడు మండల కేంద్రంలో అన్న క్యాంటీన్ దాదాపు పూర్తయిందని.. వచ్చే సంక్రాంతికి దీనిని ప్రారంభిస్తామని తెలిపారు.

## గంగమ్మ దేవి గుడి నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో సర్పంచులకు సన్మానం




**మల్లాపూర్ జనవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామ గంగమ్మ దేవి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో రేగుంట సర్పంచ్ తీట్ల లహరి రాజేష్ మరియు ఉప సర్పంచ్ గనవేణి నందిని మల్లేష్ లను సన్మానించిన ఇటిక్యాల సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ సుంకిసాల సత్తన్న మరియు ఇతర పాలక వర్గ సభ్యులు, ఈ కార్యక్రమంలో ఇటిక్యాల, రేగుంట గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మల్లాపూర్ బిజెపి ప్రధాన కార్యదర్శి నియామకం



**మల్లాపూర్ జనవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**
భారతీయ జనతా పార్టీ మల్లాపూర్ మండల ప్రధాన కార్యదర్శిగా గోపీనేని రాజేందర్ యాదవ్ ని ఎన్నుకున్నట్టు బిజెపి మల్లాపూర్ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గోపీనేని రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కార్యకర్తలకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**మల్లాపూర్ జనవరి 6 (రిపబ్లిక్ న్యూస్)**
మల్లాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమేష్, యంపిడివో శ్రీకాంత్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగుపేట 14వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బుడోళ్ళ ల భుజంగం రావు



**ఆందోల్ ప్రతినిధి జనవరి 6( రిపబ్లిక్ న్యూస్)** జోగుపేట పట్టణంలో 14వ వార్డు కౌన్సిలర్ గా ఇదివరకే పలు పార్టీల నాయకులకు అవకాశం ఇచ్చిన వార్డులో ఎవరి సొంత ప్రయోజనాల కోసం వారు కౌన్సిలర్ గా గెలుపొందారు ఇప్పటికైనా వార్డులో ఉన్న ప్రజలు వాడు అభివృద్ధి చేసుకోవడం కోసం మన కోసమై మనలో ఒకడిగా మీ ముందుకు వస్తున్న ఇప్పటికే వార్డులో సమస్యలపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే అంకితం గా ఉంటానని ఒక దృఢమైన నమ్మకంతో 14 వార్డ్ స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఆశిస్తూ మీ బుడ్డోళ్ల భుజంగం రావ్

## పేద విద్యార్థుల సంక్షమం కోసం శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం

**పేద విద్యార్థులకు చలి నుండి రక్షణగా 200 బ్లాంకెట్స్ అందజేత**

**మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలానీ సేవలను కొనియాడిన కలెక్టర్**



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 6( రిపబ్లిక్ న్యూస్)**పేద విద్యార్థుల సంక్షమం కోసం చలి నుండి రక్షణగాలిమిటెడ్ వారి సేవా దృక్పథం అభినందనీయం విద్యార్థులకు ఉపయోగపడే బ్లాంట్స్ అందించి తోడ్పాటు అందించిన శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వర్క్స్ (ఫ్యాక్టరీచిన్నాశివనూర్ గ్రామం, చేగుంట మండలం, మెదక్ జిల్లా – వారి సేవలు అభినందనీయమని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిఎం ఇండస్ట్రీ జి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర కాయిర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ భరత్ కుమార్ మలాని, 200 బ్లాంట్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షమానికి వారికి ఉపయోగపడే చలి రక్షణగా బ్లాంట్స్ అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరికొంతమంది ముందుకు వచ్చి బ్లాంట్స్ అందించినట్లయితే వెంటనే పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావు,వెంకటేశ్వర కాయిర్ ప్రాడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ జిఎం లక్ష్మనారాయణ, మేనేజర్ జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సిరి క్యాలెండర్ ను చౌటాకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరణ




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి జనవరి 6( రిపబ్లిక్ న్యూస్** చౌటాకుర్ మండలం చౌటాకుర్ గ్రామ సర్పంచ్ నూతన సర్పంచిగా బాధ్యతలు స్వీకరించి గ్రామములో పలు అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం తనకు తన దృష్టికి వచ్చిన ఏ సమస్యనైనా ఎనక ముందు ఆలోచన చేయకుండా సమస్య పరిష్కారమే దిశగా పనిని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఇప్పటికే గ్రామంలో స్ట్రీట్ లైట్లు గ్రామ చుట్టుపక్కల ఉన్న మురికిపో దలను తొలగించడం గ్రామంలో తన సొంత నిధులతో బోర్లు వేయించడం డ్రైనేజీ మురికి కాలువలను శుభ్రం చేయడం గ్రామ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఏ సమస్య ఉన్న తన భుజాలపై వేసుకొని సమస్యను పరిష్కరించడంలో ముందంజలో ఉండి యూత్ కు ఉత్సాహంతో పెద్దమనుషులతో కలియ తిరుగుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలపై పర్యవేక్షణ చేస్తూ ఈరోజు గ్రామపంచాయతీ ఆవరణ పరిధిలో ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామా గౌడ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల రమేష్ వార్డు మెంబర్ షరీఫ్ పంతులు సంతోష్ మల్లేశం చక్రపాణి నాగేష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## మునిసిపల్ ఎన్నికల పరిధిలో నోడల్ అధికారులు విధులు సమర్థవంతంగా నిర్వహించాలి

**-జగిత్యాల జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**






**రాయికల్ పట్టణం జనవరి 06( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లాలోని ఐదు మున్సిపల్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కొరకు భాగంగా నోడల్ అధికారులకు కేటాయించిన విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ తో కలిసి రెండో సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు. మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ. జిల్లాలోని జగిత్యాల. కోరుట్ల. మెట్పపలి. ధర్మపురి. రాయికల్. మున్సిపల్ ఎన్నికల నోడల్ అధికారి కేటాయించిన ఆయా విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు మరియు నామినేషన్ కేంద్రాలు మున్సిపాలిటీ వారిగా ఎన్ని ఏర్పాటు చేయాలి మరి ఎక్కడ ఏర్పాటు చేయాలి అనేది ప్రణాళిక చేసుకోవాలి. ప్రతి పోలింగ్ స్టేషను మరియు నామినేషన్ కేంద్రాలను మున్సిపల్ కమిషనర్లు ప్రత్యక్షంగా సందర్శించాలి. పోలింగ్ సిబ్బంది మరియు ఆర్వోల నియామకం శిక్షణ అందించడం డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు పోలింగ్ స్టేషన్ల వద్ద మౌలిక వసతులు. భద్రత ఏర్పాట్లు ఎన్నికల కోడ్ అమలు ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్. స్టాటిక్ సర్వే లైన్స్ బృందాల ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐదు మున్సిపాలిటీలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు ఆయా మున్సిపాలిటీలను సందర్శించి ఏర్పాట్లపై మున్సిపల్ కమిషనర్లతో చర్చించి తగు సూచనలు అందించి పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలి. అలాగే ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్ని శాఖల మధ్య సమన్వాయం ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి ఎన్నికలను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు. జిల్లా నోడల్ అధికారులు. మున్సిపల్ కమిషనర్లు. మరియు తదితరులు పాల్గొన్నారు

## మహిత పూర్లో విద్యుత్ సమస్యలు పరిష్కారం కొరకు ప్రజా బాట

**---విద్యుత్ ట్రాన్సకో ఎ. ఇ. టి నవీన్**




**రాయికల్ పట్టణం జనవరి 06( రిపబ్లిక్ న్యూస్)**
ప్రతి గ్రామంలో క్షేత్ర స్థాయిలో విధ్యుత్ సమస్యలు పరిష్కరించుట కొరకు నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అఫ్ తెలంగాణ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామంలో పలువురు వ్యవసాయ రంగానికి సంబందించిన రైతుల ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ ఎ ఈ నవీన్ మాట్లాడుతా ప్రతి గ్రామంలో రైతుల వ్యవసాయ భూమిలకు పరికరంలకు సంబంధించిన వస్తువులు మామిడి తోటలలో వరి సాగు చేస్తున్న సమయంలో పొలాల్లో గాని ఇతర వ్యవసాయ పంట సాగు చేయుచున్న భూమిలలో అనుకోకుండా విద్యుత్ సమస్యలు విద్యుత్ షాక్ కు గురి కాకుండా, వ్యవసాయ రంగంలో ట్రాన్సార్మర్ల రిపేర్ ఉన్న వ్యసాయ భూమి లలో కరెంట్ స్తంభములు వంకర అయినను విరిగిపోయినను, కరెంట్ వైర్లు, జంపర్లు క్రిందికి వేలాడుతూ ఉన్నాను, ఇంకా ఏది అయిన విద్యుత్ సమస్యలు రాకుండా తగు జాగ్రత్తలు సూచనలు చేసారు ఇ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, నేమిల్ల నారాయణ,, శివనీతి గంగారెడ్డి, మిట్టపెల్లి రాజేందర్, అనుమల్ల సత్య నారాయణ, స్వామి రెడ్డి, బుచ్చన్న, భూమేష్, శ్రీనివాస్, మల్లారెడ్డి, నాగుల మల్లేష్ జెలపతి, రాజు,గంగారాం, విద్యుత్ కాంట్రాక్టర్ పాలడుగు నరసింహా రెడ్డి, సిబ్బంది కట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశవాదులు... ఆశపడుతున్నారు అడ్డుకుంటాం...!

**... రాయికల్ మున్సిపాలిటీలో తై బజార్ రద్దు చేస్తాం... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి**

**... ఉగాదికి నూతన పెన్షన్లు మంజూరు... హుస్సేన్ సాగర్ తరహా మాదికుంటను మారుస్తాం**

**.. 5కోట్ల నిధులతో ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులు.. కష్టపడ్డ కాంగ్రెస్ నాయకులకు అండగా ఉంటా ....మాజీమంత్రి జీవన్ రెడ్డి**





**రాయికల్ పట్టణం జనవరి 06( రిపబ్లిక్ న్యూస్)**
కష్టకాలంలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ జెండా మోసిన వారికే పార్టీ టికెట్టు దక్కుతుందని అవకాశవాదులు ఆశపడుతున్నారని అడ్డుకుంటామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయికల్ పట్టణంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లను మాజీ మంత్రి పరిశీలించి అనంతరం పట్టణంలోని వివిఎస్ గార్డెన్ లో మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉన్న రాయికల్ పట్టణంలో శంకుస్థాపన చేసిన 60 డబుల్ బెడ్ల నిర్మాణం పూర్తి చేయలేకపోయారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి విడతలవారీగా బిల్లులు మంజూరు చేసిందన్నారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నిరుపయోగంగా ఉన్న ఫిల్టర్ బెడ్ మరమ్మత్తులకు 5కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు ఉన్న పెన్షన్లు రెండు వేలకు పెంచాలని సూచించడంతో 2000 పెంచినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు లేక తొమ్మిదేళ్లు ప్రజలు ఇబ్బందులు పడ్డారని అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందించి అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేసేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మాదిగ కుంటను మురికి కుంటగా మార్చారని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తే మాదికుంటను శుద్ధిచేసి హుస్సేన్ సాగర్ తరహా జల దృశ్యంగా మారుస్తామన్నారు. బోర్నపల్లి బ్రిడ్జితో రాయికల్ పట్టణం వ్యాపారంలో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,రాయికల్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మమత,మాజీ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నరసయ్య,కడకుంట్ల నరేష్,రాకేష్,షాకీర్, మున్నూ,మొబిన్,శ్రీకాంత్, రాజారెడ్డి,నాగరాజు,అశోక్, భూమయ్య, రాజేష్,బొద్దుల శివ, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.